జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 23 | జనవరి | 2026 ◆ పేజీలు : 5



## పట్టణ అభివృద్ధే ప్రధాన ధ్యేయం... ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జనవరి22(ప్రజా జ్యోతి)** పట్టణ ప్రజల కోసం అభివృద్ధి ప్రధాన ధ్యేయం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పట్టణంలోని 19 వ వార్డు రవీంద్ర ఆర్ట్స్ రోడ్డు లోని 54 మీటర్లు రూ..5 లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి కాలయాపన లేకుండా,ప్రతి ఒక్కరికి, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధిలో ముందు ఉంచడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎనలేని కృషి చేస్తూ

మిగతా 2 లో...




# ఆన్లైన్ విధానంలో ... ఇసుక సరఫరా

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పారదర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు
- మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై తహశీల్దార్లకు, ఎంపిడివోలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఓటిపిఎస్ (ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్) ద్వారా పూర్తి పారదర్శకంగా ఇసుక పంపిణీ కి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై తహశీల్దార్లకు,ఎంపిడివోలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక పారదర్శకంగా పంపిణీకి ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.అప్లికేషన్ అమలుకు వచ్చిన తర్వాత మాన్యువల్ గా ఇసుక పంపిణీ చేయవద్దని కలెక్టర్ అన్నారు. అప్లికేషన్ లాంచ్ కాగానే జిల్లాలో ఉన్న ఇసుక రీచ్ లు,వాటిలో ఇసుక లభ్యతపై జాయింట్ తనిఖీలు చేపట్టి నివేదిక సమర్పించాలన్నారు. డాటాలో ఖచ్చితత్వం ఉండాలని, ఏ మండలంలో, ఏ రీచ్ లో ఎంత క్యూబిక్ మీటర్ల మేర ఇసుక లభ్యత ఉందో అప్లికేషను కు మ్యాపింగ్ చేయాలన్నారు. వచ్చే సోమవారం కల్లా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఇసుక పంపిణీకి ధర నిర్ణయం చేపట్టాలన్నారు.సరసమైన ధరలో,సమయానికి ఇసుకను అందిస్తే, వినియోగదారుడు ప్రయివేటు కు వెళ్లి

మిగతా 2 లో...




# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి
- రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- గ్రామాల్లో పారిశుద్ధ్యం, రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్లు, ఎంపిడివోలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తహశీల్దార్లు, ఎంపిడివోలతో రెవెన్యూ సమస్యలు, గ్రామాల పారిశుద్ధ్యం పై అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,అధికారులు ప్రజల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచుల శిక్షణా కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఉదయాన్నే అధికారులు

మిగతా 2 లో...

## చోరీ కేసులో నిందుతుడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

- చింతకాని ఎస్సై



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక చోరీ కేసులో నిందుతుడిని అరెస్ట్ రిమాండ్ కు తరలించినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు.వందనం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ రావు అతని కుటుంబ సభ్యులతో ఈనెల 15 తారీకు నాడు తిరుపతి దర్శనానికి వెళ్లి తిరిగి 20వ తారీకు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండగా గమనించి ఎవరో దొంగలు పడ్డారని ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు వస్తువులు వెండి వస్తువులు కొంత నగదు మరియు టీవీ కనిపించకపోవడంతో చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు నమోదు చేసి అట్టి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులలో ఒక వ్యక్తిని ఈరోజు చింతకాని ఎస్ఐ తన సిబ్బందితో వందనం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా దొంగతనం చేసిన సొమ్ముతో ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తి కాకరకాయల నరేష్ వందనం గ్రామం అను వ్యక్తి పారిపోతుండగా పట్టుకొని అతని వద్ద నుండి దొంగతనం చేసిన వస్తువులను రికవరీ చేసి అతని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. మరో నిందితుడు కందుకూరి సోమాచారి సత్తుపల్లి పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు చెందించిన ఎస్సై ఎన్ వీరేందర్, ఏ ఎస్ ఐ లక్ష్మణ్ చౌదరి, హెచ్ సి రాములు హెచ్ సి శ్రీనివాస్ పీసీ గజేంద్ర పి సి శ్రీనివాస్ వైరా ఇంచార్జ్ ఏసీపీ వసుంధర యాదవ్ అభినందించారు.

## రామదాసు కు పట్టువస్త్రాలు సమర్పించిన వారసులు



**నేలకొండపల్లి, జనవరి 22 ప్రజా జ్యోతి:**శ్రీ భక్తరామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా పదో తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు గురువారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే జయంతి ఉత్సవాల సందర్భంగా రామదాసు కు ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు . నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతీ ఏటా జయంతి ఉత్సవాల కు పట్టు వస్త్రాలు సమర్పించటం అనవాయితీ గా వస్తుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి. పూజారి సామిత్రి రమేష్, వార్డు సభ్యులు కురాకుల ప్రమీలా సామాల కోటేశ్వరరావు, బ్రహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంగువ రామకృష్ణ. గ్రామ పెద్దలు పసుపులేటి ఉపేందర్. కురాకుల నాగేశ్వరరావు. చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ త్రివేణి స్కూల్లో ప్రమాద నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదా నం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, బస్టాండ్ మేనేజర్ రఘుబాబు, త్రివేణి స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో విద్యార్థులకు వివరించారు.పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సమాజ భద్రతకోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లో త్రివేణి ఎప్పుడూ ముందు ఉంటుందని ఉద్ఘాటించారు.వ్యాసరచన పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి,చిన్నారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేసిన త్రివేణి విద్యా సంస్థ యాజమాన్యానికి టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్దే ప్రధాన ధ్యేయం...

(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్రాన్ని ప్రజాపాలనలో నడిపిస్తున్నారని తెలియజేశారు. ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని, రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లో అందరూ ఏకతాటిపై ఉండి, కాంగ్రెస్ ని గెలిపిస్తే అభివృద్ధిలో ఇంకా ముందు ఉంటుందని తెలియజేశారు. నిరుపేదల అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, పట్టణంలోని ప్రతి ఓటరు ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మందపాటి రవీందర్ రెడ్డి, తోట సుజలారని,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

# ఆన్లైన్ విధానంలో ఇసుక సరఫరా




(మొదటి పేజీ తరువాయి...)

నాసిరకం ఇసుక కొనే అవసరం కలగదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,గృహ అవసరాలకు మొదటగా ఇట్టి అప్లికేషన్ ద్వారా ఇసుక పంపిణీ చేపట్టి, ఆ తర్వాత ప్రభుత్వ నిర్మాణాలకు అమలుచేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.మన ఇసుక వాహనం వెబ్,మొబైల్ అప్లికేషన్ పై అధికారులు పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. యాప్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులకు క్షేత్ర తనిఖీ, ఆమోదం తెలపాల్సి ఉన్నందున ఇట్టి దానిపై ఎంపిడివోలు మండల స్థాయిలో వర్క్ షాప్ ఏర్పాటుచేసి పంచాయతీ కార్యదర్శులకు,ట్రాన్స్పోర్ట్ వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆమోదం పిదప తహసీల్దార్ చే టోకెన్ జారీచేయుట జరుగుతుందని అన్నారు. అధికారులు, ప్రజల్లో ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై పూర్తి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తహశీల్దార్లు,ఎంపిడివోలకు ఓటిపిఎస్ వెబ్,మొబైల్ అప్లికేషన్ పై అవగాహన కల్పించారు.అనంతరం తహశీల్దార్లు, ఎంపిడివోలు లేవనెత్తిన సందేహాల నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ, ఏడి మైన్స్ సాయినాథ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు,తహశీల్దార్లు,ఎంపిడివోలు,అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

క్షేత్ర సందర్శనలు చేయాలన్నారు. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులు 30 శాతం పారిశుద్ధ్యానికి, 30 శాతం త్రాగునీటి సరఫరాకు కేటాయించాలన్నారు. అన్ని గ్రామాల్లోని ట్రాక్టర్ లు పనిచేయు విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం,త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్లను ఏ రోజుకారోజు పరిష్కరించాలన్నారు.స్లాట్ల పెండింగ్ ఉండరాదని, ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పిదప 45 రోజుల్లో గ్రౌండింగ్ కాని యెడల, అట్టి వాటిని రద్దు చేసి, ఎమ్మెల్యే ల దగ్గర తాజా ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ఇట్టి రద్దు విషయంలో మరీ నిరుపేదలు ఉండి, ఆర్థికంగా కట్టుకోలేని వారున్నచో స్వయం సహాయక సంఘాల నుండి రుణం ఇప్పించే విధంగా సహకరించి, వారికి తోడ్పాటు అందించాలన్నారు. భూభారతి పోర్టల్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమయానికి లాగిన్ అవ్వాలని, లాగిన్ కాకుండా స్లాట్ లను క్యాన్సిల్ చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.బుక్ అయిన స్లాట్లన్నీ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు.భూభారతి లో 60 రోజులకు పైబడి దరఖాస్తులు పెండింగులో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి,యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులు ఆన్లైన్లో అప్ డెట్ వెంట వెంటనే చేయాలన్నారు.తహశీల్దార్లు వారి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర ఆవశ్యకత లపై వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.సమస్యలుంటే వెంటనే దృష్టికి తేవాలన్నారు. 22ఏ భూముల విషయంలో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు.జిల్లాలో 300 మంది లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో 5 పెద్ద సర్వే నెంబర్లను తీసుకొని సర్వే ప్రక్రియ చేయాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పిఓటి, అసైన్డ్, సీలింగ్, పోరంబోకు తదితర ఎంత విస్తీర్ణంలో ఉన్నది లెక్క తేల్చాలన్నారు.జిల్లాలో ప్రతి మండలం నుండి 3 గ్రామాల చొప్పున 70 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అన్నారు.అభివృద్ధి పనులకు భూ సేకరణ త్వరితగతిన చేయాలన్నారు. చింతకాని లో నర్సింగ్ కళాశాల,మధిర లో ఐటి హబ్ కు స్థల కేటాయింపు వెంటనే చేయాలన్నారు. ల్యాండ్ పార్సిల్ లను గుర్తించాలన్నారు.అధికారులు నిర్లక్ష్యం,నిర్లిప్తతను సహించేది లేదని, ప్రాధాన్యత అంశాలపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని,అంశాల పరిష్కారం పై అధికారుల పనితీరును అంచనా వేయనున్నట్లు,పనితీరులో వెనుకబడ్డ వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు,జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాస రావు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివోలు,అధికారులు పాల్గొన్నారు.

# మోడీ బిజెపి పాలనలో దేశంలో పెరిగిన నిరుద్యోగ తీవ్రత.యువత పోరాటాలకు సిద్ధం కావాలి

- ఏ.ఐ.వై.ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి క్యాలెండర్ ముద్రించడం అభినందనీయం
- ఏ.ఐ.వై.ఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా పిలుపు
- ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల.రామకృష్ణ వెల్లడి
- ఏ.ఐ.వై.ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** దేశంలో మోడీ, బిజెపి పాలనలో నిరుద్యోగ తీవ్రత రోజురోజుకు పెరుగుతోందని, ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏ.ఐ.వై.ఎఫ్) స్వాతంత్ర్య సమరయోధుల,మహనీయుల పోటోలతో,నిరుద్యోగుల డిమాండ్స్ తో ఖమ్మం జిల్లా సమితి ఏఐవైఎఫ్ క్యాలెండర్ 2026 ముద్రించడం అభినందనీయం అన్ని యువత పోరాటాలకు సిద్ధం కావాలని ఏ.ఐ.వై.ఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల.రామకృష్ణ పిలుపునిచ్చారు.అఖిల భారత యువజన సమాఖ్య(ఏ.ఐ.వై.ఎఫ్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక గిరిప్రసాద్ భవన్ లో ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యాలయంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.ఐ.వై.ఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల.రామకృష్ణజిల్లా నాయకత్వం సంయుక్తంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకులు ఆఫీస్ బేరర్ చింతల.రమేష్ అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఏ.ఐ.వై.ఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా మాట్లాడుతూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందని,దేశంలో ఒకవైపు నిరుద్యోగ తీవ్రత రోజురోజుకు పెరుగుతుంటె మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి పూర్తిగా ఆ పథకాన్ని నిరుగార్చి తీసివేసే కుట్రలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో మోడీ,బిజెపి పాలనలో నిరుద్యోగ తీవ్రత రోజురోజుకు పెరుగుతోందని,ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏ.ఐ.వై.ఎఫ్)స్వాతంత్ర్య సమరయోధుల,మహనీయుల పోటోలతో,నిరుద్యోగుల డిమాండ్స్ తో ఖమ్మం జిల్లా క్యాలెండర్ 2026 ముద్రించడం అభినందనీయం అన్ని యువత పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందుతుందని,నిరుద్యోగ భృతి ఉద్యోగ క్యాలెండర్ లను అమలు చేసి నోటిఫికేషన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.స్వాతంత్ర్య సమరయోధుల,మహనీయుల పోటోలతో,నిరుద్యోగుల డిమాండ్స్ తో ఖమ్మం జిల్లా క్యాలెండర్ 2026 ముద్రించడం జరిగిందని,క్యాలెండర్ ముద్రణకు అడ్వర్టైస్మెంట్స్ ఇచ్చి ప్రోత్సహించిన వారందరికీ ఏ.ఐ.వై.ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి తరుపున ధన్యవాదాలు,అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ శ్రీమాన్, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన.ఉపేందర్,నాయకులు చిరా.ఉపేందర్,దాసరి.బన్ను,వెంకటేష్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి... డిఎం గురిజాల



**సత్తుపల్లి జనవరి22(ప్రజా జ్యోతి )** ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం కల్పించవచ్చని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా స్థానిక లయన్స్ క్లబ్ సహకారంతో సత్తుపల్లి డిపోలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా ఉండాలని అన్నారు. ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానమని ఈ సందర్భంగా ఆయన అన్నారు రక్తదానానికి మించిన దానం మరొకటి ఉండదని రక్తదానం చేసిన వ్యక్తి మరొకరికి ప్రాణాన్ని ఇచ్చినట్లే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరు ప్రాణదాతలుగా మిగులుతారు అని ఈ సందర్భంగా రక్తదాతలను ఆయన కొనియాడారు. చాలామందికి రక్తదానం చేయటం వలన ఏదో జరుగుతుంది అపోహలో ఉన్నారు కాబట్టి అపోహను పోగొట్టి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి సమాజంలో ఆదర్శంగా నిలిచేటట్టు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా సత్తుపల్లి లైన్స్ క్లబ్ వారి సహకారం మరువలేనిది అని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ సత్తుపల్లి అధ్యక్షులు గోగడ. రవికుమార్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంది అని, ముఖ్యంగా రక్తదాన శిబిరం నిర్వహించడంలో సత్తుపల్లి క్లబ్ సహకారం తీసుకోవడం సంతోషకరంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, పి రమేష్, వీ జగన్మోహన్రావు, జె సత్యనారాయణ, విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, ఆర్టీసీ వి బి వో కిన్నెర ఆనందరావు, డిఐ ప్రభాకర్, సేఫ్టీ వార్డెన్ రఘురాం, కాంతారావు, ఏడీసీలు వెంకటయ్య, బాలస్వామి, ఇబ్రాయిల్, జాకబ్, ఆనందం, వెల్ఫేర్ కమిటీ మెంబర్ సైదిరెడ్డి ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు,మాజీ ఎంపీ నామ







**కారేపల్లి,జనవరి 22, ప్రజా జ్యోతి :** గుండెపోటుతో మృతి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి కుటుంబానికి బిఆర్ఎఫ్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని రాజ్యసభ సభ్యుడు ముద్దిరాజు రవి చంద్ర,మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావులు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గాదిపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి బుధవారం గుండె పోటుతో మరణించినారు. మృతుడు కృష్ణారెడ్డి స్వగ్రామానికి గురువారం వారిద్దరు వేరువేరుగా చేరుకొని భౌతికకాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి,ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, టిఆర్ఎస్ జిల్లా యూత్ విభాగం నాయకులు ముత్యాల వెంకట అప్పారావు,మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,బీఆర్ఎస్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ధరావత్ మంగీలాల్,అడప పుల్లారావు, బానోత్ దేవుల నాయక్, హనుమకొండ రమేష్,కొండబోయిన నాగేశ్వరరావు, తాత వెంకన్న,బానోత్ రాందాస్,గడిపర్తి వీరన్న, నానబాల మల్లయ్య, సత్యనారాయణ,పంతులు నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఉద్యమకారుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ నామ సింగరేణి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో మృతి చెందాడు.దీంతో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యుడు నామా నాగేశ్వరరావు గురువారం కారేపల్లిలోని జడల నివాసానికి చేరుకొని చిత్రపటం వద్ద నివాళులర్పించి, వెంకటేశ్వర్లు సతీమణి మాజీ ఎంపిటిసి జడల వసంత, కుమారుడు జడల కళ్యాణ్తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు,గొట్టేటి మాధవరావు,వాకధాని కోటేశ్వరరావు,బత్తుల శ్రీనివాసరావు,హనుమకొండ రమేష్,కోటా చారి,డొంకెన రవీందర్,సోమందుల నాగరాజు,గంగరబోయిన సత్యం, ముజ్జు,పేర్ని వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి, పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**రఘునాథపాలెం జనవరి 22 ప్రజా జ్యోతి :** రఘునాథపాలెం మండలం కేంద్రంలో గురువారం రఘునాథపాలెం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ నరేష్, ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ప్రజా జ్యోతి, క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని, వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు ప్రజాస్వామ్యంలో పత్రిక రంగం నాలుగో స్తంభంగా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వానికి, ఇతర సంస్థలకు జవాబుదారీతనం కల్పించే శక్తివంతమైన, స్వతంత్ర విభాగంగా మీడియా నిలుస్తుందని పేర్కొన్నారు. పత్రికా రంగంలో నూతన ఒరవడితో అనధికాలంలోనే విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో ప్రజా జ్యోతి, పత్రిక ఒకటి అని తెలిపారు.మరింత మంచి కథనాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బ్యూరో శ్రీనివాస్, రఘునాథపాలెం మండలం రిపోర్టర్, శ్రీను సతీష్, క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## కీ. శే. శకుంతల దశ దిన కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ

- చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు





**రఘునాథపాలెం జనవరి 22 ప్రజా జ్యోతి :** చింతగుర్తి మాజీ సర్పంచ్ మెంటం రామారావు మాతృమూర్తి మెంటం శకుంతల ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు. చింతగుర్తి గ్రామం లో. దశదిన ఖర్మ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై శకుంతల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పలు గ్రామాల నుంచి నాయకులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.శకుంతల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు అజ్మీరా వీరు నాయక్,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,కూరాకుల వలరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,సర్పంచ్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,దేవభక్తిని కిషోర్,మాజీ సర్పంచ్ హరిప్రసాద్,చెరుకూరి ప్రదీప్,పిన్ని కోటేశ్వరరావు, అప్పని శంకర్రావు, కొండపర్తి మల్లికార్జునరావు, నాగళ్ళ భద్రయ్య, ఉదయ్, మన్సూర్, సురేష్, నరసయ్య, వెంకటేశ్వర్లు,యాస రామారావు,తాత వెంకటేశ్వర్లు,దొంతు సత్యనారాయణ,నున్నా శ్రీను,సంగయ్య,వెంకటేశ్వర్లు,సూర్య,వైస్ సర్పంచ్ రవి,కుతుంబాక నరేష్,దానయ్య,కొండయ్య,బుచ్చయ్య,మోరంపూడి సాయి, రమేష్,ప్రసాద్,నరేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక పోరులో సిపిఐ రాఘవ రావు పోటికి.. సై



**ఖమ్మం వైరా జనవరి 22 ప్రజా జ్యోతి :** వైరా పురపాలక పోరులో సిపిఐ పార్టీ నుండి మిట్టపల్లి రాఘవ రావు ఐదో వార్డు కౌన్సిలర్గా బరిలో నిలవనున్నారు. ఇప్పటికే తన సన్నిహితులు, బంధువులు స్నేహితులతో మంతనాలు జరుపుతున్నారు. వార్డులో ఉన్న వాటర్లతో ఫోన్లో సంపాదిస్తూ తమ గెలుపు కోసం పని చేయాలని అభ్యర్థిస్తున్నారు. సిపిఐ కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని నిబంధన ఉన్నప్పటికీ, రాఘవరావు ఐదో వార్డులో పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఆయనకి వార్డులో విస్తృతమైన సంబంధాలు ఉన్నాయి. బంధువులు, స్నేహితుల సంబంధాలు ఉన్నాయి. పొత్తు ఖరారై సిపిఐకి ఎన్ని సీట్లు దక్కనున్నోయ్ చూడాల్సి ఉంది. పొత్తు కుదరకపోయినా, ఒంటరిగానైన బరిలో నిలవడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే, రిజర్వేషన్లు ఖరారైన దగ్గర నుండి, రోజు వాటలర్తో మంతనాలు జరుపుతున్నారు. పొత్తులు ఎలా ఉండబోతున్నాయో వేచి చూడాలి. ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే, ప్రధాన పార్టీల చర్చలు కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. రాఘవరావు గత మున్సిపాలిటీ మొదటి ఎన్నికల్లో 12వ వార్డులో పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన విషయం తెలిసిందే. సౌమిడిగా పేరు ఉన్న, రాఘవరావు ఈ దాపా ప్రజల్లో తనమీద ఉన్న సానుభూతి తనని గెలిపిస్తుందని ఆయన గట్టి నమ్మకంతో ఉన్నారు.

## కొత్తూరు పాలకవర్గం తొలి సమావేశం

- గ్రామ సభలో ఆమోదించిన పలు తీర్మానాలు



**సత్తుపల్లి జనవరి22(ప్రజా జ్యోతి ):** కొత్తూరు పాలకవర్గం ఏర్పడిన తరువాత తొలి సమావేశాన్ని సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, పాలకవర్గ ఆధ్వర్యంలో గురువారం తొలి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానంతరం గ్రామంలో ప్రధాన వీధులలో మరియు అవసరమైన ప్రాంతాల్లో సిసి రోడ్లు చేపట్టాలని, ప్రజల సౌకర్యార్థం అవసరమైన చోట మిడ్ పోల్స్ ఏర్పాటు చేయాలని, గ్రామంలో తాగునీటి సమస్యకు పూర్తి పరిష్కారం చూపాలని, గ్రామ పరిశుభ్రత మెరుగుపడేందుకు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయాలని, గ్రామ పరిధిలోని గో వధ నిర్మూలన కఠినంగా అమలు చేయాలని, గ్రామ భద్రత దృష్ట్యా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, గ్రామానికి 6 సి సి కెమెరాలు అవసరం ఉన్నాయని, దాతలు ఎవరైనా ఉంటే సహకరించాలని, గ్రామాభివృద్ధికి తోడ్పడాలని తొలి సమావేశంలో తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇలాంటి తీర్మానాలు చేయడం పట్ల గ్రామస్తులు పాలకవర్గంను అభినందించారు. అనంతరం ఐదో వార్డ్ మెంబర్ కూరపాటి శ్యామల శ్రీనివాసరాజు ఒక సీసీ కెమెరాను, కృష్ణ ఒక సీసీ కెమెరాలు గ్రామనికి విరాళంగా ఇస్తామని తెలియజేశారు.

## మహిళా సమాఖ్య నూతన పాల పాలకవర్గం ఎన్నిక



**ఖమ్మం వైరా జనవరి 22 ప్రజా జ్యోతి :** వైరా మండల పరిధిలోని శ్రీదేవి మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని గురువారం ఏపీవో కార్యాలయంలో ఎన్నుకున్నారు. ఏపీవో రాంబాబు అధ్యక్షతన మహిళా సమైక్య సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలకవర్గ అధ్యక్షురాలుగా బిస్మిల్లా, ప్రధాన కార్యదర్శిగా, బొడ్డు సునీత, కోశాధికారిగా కళ్యాణిని మహిళా సభ్యులు ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీదేవి మండల మహిళా సమైక్య సభ్యులందరూ పాల్గొన్నారు.

## మంచి నాయకున్ని కోల్పోయాము

- **మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్**



**కారేపల్లి, జనవరి 22, ప్రజా జ్యోతి:** మంచి నాయకుడిని కోల్పోయమని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ అన్నారు. బుధవారం సింగరేణి మండల పరిధిలోని గాదెపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ గురువారం వారి ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు .మాజీ ఎంఎల్ఏ వెంట మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ ఛైర్మన్ మంగీలాల్, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, గుగులోత్ సురేష్ తదితర స్థానిక నాయకులు నివాళులర్పించి వారిలో ఉన్నారు.అనంతరం గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజీత్ ఇంటి వద్ద తేనెరు సేవించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ భూక్యా సోని జామ్లా, రామూర్తి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు భూక్య రంగారావు, పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు

- **కంచర్ల పెంటయ్య - గోపాలరావు**



**ఖమ్మం వైరా జనవరి 22 ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని గొల్లెనపాడు గ్రామ సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు అమరజీవి కామ్రేడ్ కంచర్ల పెంటయ్య 26వ వర్ధంతి గురువారం గొల్లెనపాడు గ్రామంలో మోదుగు ఉపేంద్ర అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యమల గోపాలరావు మాట్లాడుతు గొల్లెనపాడు గ్రామంలో నాయకులు కామ్రేడ్ వెంపటి సాంబయ్య, వేంపటి వెంకటయ్యతో కలిసి పని చేసిన చిన్న పెంటయ్య పంచాయతీలను తీర్చడంలో నేర్పరని అన్నారు. గ్రామ ప్రజల్లో ఐక్యతకు కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో కంచర్ల పెంటయ్య కూతురు చెరుకూరి పద్మ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆళ్ల వెంకట రావు, పెద్ద రాజా, కంచర్ల నారాయణ, ప్రతాపనేని రమేష్, మోదుగు ఉపేంద్ర ,కంచర్ల కృష్ణ ,కంచర్ల వెంకన్న, కంచర్ల వెంకటి ,కంచర్ల లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతే లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం

- **ట్రాఫిక్ ఏసీపీ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీ చైతన్య కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం,హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాల లు, బస్టాండ్లు,ఆసుపత్రులు,పరిశ్రమలు,మార్కెట్ ప్రాంతాలు,దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు,యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు.



# పి.సి.పి.ఎన్.డి.టి. జిల్లా అడ్వైజరి కమిటి మీటింగ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గారిడా. డి. రామారావు అధ్యక్షతన పీ.సీ.పీ.ఎన్.డీ.టీ. ( గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ) చట్టం–1994, నిబంధనలు–2006 కు సంబంధించిన జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో నిర్వహించగా అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ, డా . చందు నాయక్, డా. కె. మాధవి డి.జి.ఓ,ఐ.ఎం.ఎ. ప్రెసిడెంట్ డా.ఎస్. రేష్మ బేగం,హెచ్.ఓ.డి.డా..బి. బాబు రత్నాకర్,డి.పి. ఆర్.ఓ.ఎం.ఎ.గౌస్,డా.ఆర్.సురేఖ,డి. హెచ్.డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ.లు డా. వేణుమాధవ రావు, డా. ప్రదీప్ బాబు ,ఈ.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, డెమో వి. సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్ తదితరులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. 20–01–66 నాటికి జిల్లాలో పి.సి.పి. ఎన్.డి.టి. చట్టం కింద స్కానింగ్ సెంటర్ల కొత్త నమోదు, రినివల్ , ఉద్యోగుల పేర్ల మార్పులు, తొలగింపులకు సంబంధించిన మొత్తం 24 దరఖాస్తులు అందినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వివరాలను చదివి వినిపించారు.అందుకు సంబంధించిన జాబితాను సమావేశంలో పాల్గొన్న సభ్యులందరికీ కాపీలను అందించారు.స్కానింగ్ మెషిన్ల కంపెనీ, మాడల్,సీరియల్ నంబర్ ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేయాలని, స్కాన్ యంత్రాల స్థలాన్ని మార్పు చేయరాదని స్పష్టంగా తెలిపారు.మొబైల్ స్కానింగ్ మెషిన్లను వాడడం నిషేధమని ,ఎక్కడైనా తనిఖీలు చేసినప్పుడు సీరియస్ గా మొబైల్ స్కానింగ్ మెషిన్లను తరలిస్తున్నది గమనించి వాటిని చట్టం ప్రకారం పోలీస్ కేసు నమోదు చేసి సీజ్ చేయాలనీ,జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో 'ఇచట లింగ నిర్ధారణ పయిక్షలు చేయబడవు. చేసినచో చట్టరీత్యా శిక్షార్హులు ' అని నోటీసు బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, లేకపోతే అది నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని హెచ్చరించారు. రేడియాలజీ విభాగానికి సంబంధించిన సభ్యులను ఆయా సంఘాల ద్వారా మాత్రమే చేర్చాలని సమావేశంలో సూచించారు. పీ.సీ.పీ. ఎన్.డీ.టీ. చట్టాన్ని కఠినంగా అమలు చేయడం ద్వారా బాలికల హక్కులను కాపాడడం, లింగ నిష్పత్తి మెరుగుపరచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్పష్టం చేశారు.

## మంగాపురంలో ఆటల పోటీలు ప్రారంభించిన సర్పంచ్ అశోక రాణి





**నెలకొండపల్లి, జనవరి 22 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలోని ఎంపీపీస్ పాఠశాలలో నందు గ్రామ సర్పంచ్ అశోకా రాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . సర్పంచ్ మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదగాలని సూచించారు ఆటల పోటీలు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాధాకృష్ణ, సర్పంచ్ ధీరావత్ అశోకా రాణి, ఉప సర్పంచ్ నాగరాజు, హెడ్మాస్టర్ ఆనంద్, జెడ్ పి ఎస్ ఎస్ హై స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయుడు వెంగళరావు,తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి పట్ల అంకిత భావం, సమాజం పట్ల సామాజిక స్పృహ ఉన్న గొప్ప వ్యక్తి బోడేపూడి విశ్వనాథం

- **బోడేపూడి విశ్వనాథం గారి జీవితం నేటి తరం ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకం, ఆదర్శం**
- **వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లటమే నిజమైన నివాళి**



**మధిర ప్రజా జ్యోతి :** రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి బోడేపూడి విశ్వనాథం గారి సంస్మరణ సభలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా మండల నాయకత్వం వృత్తి పట్ల అంకిత భావం, సమాజం పట్ల సామాజిక స్పృహ ఉన్న గొప్ప వ్యక్తి బోడేపూడి విశ్వనాథం అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, ట్రెజరర్ వల్లంకొండ రాంబాబు లు అన్నారు. గురువారం మధ్యాహ్నం టీఎస్ యుటిఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి రావిరాల లక్ష్మణరావు అధ్యక్షతన ఇటీవల మరణించిన రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి బోడేపూడి విశ్వనాథం సంస్మరణ సభ జరిగింది ఈ సంస్మరణ సభకు హాజరైన వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయులుగా, మండల విద్యాశాఖ అధికారిగా తాను పనిచేసిన ప్రతిచోట గ్రామస్తుల, ఉపాధ్యాయుల మన్ననలు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు బోడేపూడి విశ్వనాథం గారని, సామాజిక స్పృహ ఉన్న వ్యక్తిగా ఉద్యోగ విరమణ అనంతరం కూడా తమ స్వగ్రామంలోని పాఠశాల తరగతి గదుల నిర్మాణంలో అవిరళమైన కృషి చేశారని, వారి అంకితభావాన్ని సామాజిక స్పృహను స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న బడుగు, బలహీన, పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు నాణ్యమైన బోధన చేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని... ఆ దిశగా కృషి చేసినప్పుడే బోడేపూడి విశ్వనాథం గారికి ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని వారు అన్నారు..అంతకు ముందు రాష్ట్ర, జిల్లా, మండల, మరియు TAPRA నాయకులు విశ్వనాథం గారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ సంస్మరణ సభలో TSUTF ఖమ్మం జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, అనుమోలు కోటేశ్వరరావు, గుగులోత్ రామకృష్ణ, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు బండారు నాగరాజు, ఇర్రి వీరయ్య, ఉపాధ్యక్షులు కాజా సునీత, షేక్ ఇబ్రహీం, ప్రాంతీయ కార్యాలయం ట్రెజరర్ మహమ్మద్ రఫీ, మండల ట్రెజరర్ బి చెన్నయ్య, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరి వీరబాబు, పూర్వ జిల్లా కార్య దర్శులు తాళ్లూరి ఆంజనేయులు, అనుమోలు భాస్కరరావు, టాప్రా ఖమ్మం జిల్లా కార్యదర్శి మీరా ఖాన్, టాప్రా బాధ్యులు తలుపుల సాంబయ్య, మొండ్రు ఆశీర్వాదం తదితరులు పాల్గొని, సందేశమిచ్చి నివాళులర్పించారు.

# జర్నలిస్టుల సమస్యలపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శితో చర్చించిన మధిర ప్రెస్ క్లబ్

- రాష్ట్రస్థాయిలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడాలని విజ్ఞప్తి చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు GV, అరుణ్
- రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టు సమస్యలపై సిపిఎం పార్టీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించిన మధిర ప్రెస్ క్లబ్
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని తెలిపిన జర్నలిస్టులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తప్పనిసరిగా జర్నలిస్టుల సమస్యల పై మాట్లాడుతానని తెలియజేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టు సమస్యలను టిఆర్ఎస్ , కాంగ్రెస్ ప్రభుత్వాలు విస్మరించాయని ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో వైఫల్యం చెందాయని ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడాలని మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జీవీ సెక్రటరీ అరుణ్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కోరారు. బుధవారం మధిరలో సిపిఎం నాయకులు కామ్రేడ్ కట్ట గాంధీ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ప్రత్యేకంగా మధిర ప్రెస్ క్లబ్ సభ్యులతో పరిచయం చేసుకొని నూతన ప్రెస్ క్లబ్ కు శుభాకాంక్షలు తెలియజేసి జర్నలిస్ట్ సమస్యలపై ఆరా తీశారు ఈ సందర్భంగా మధిరలో 20 సంవత్సరాలుగా జర్నలిస్టులు పనిచేస్తున్నప్పటికీ ఇల్లు గాని ఇళ్ల స్థలాలు గాని ఆరోగ్య భద్రత గాని ఏ ప్రభుత్వం ఇవ్వలేదని అనేక కారణాలు చెబుతూ కాలయాపన చేస్తూ సమస్యలను సుప్రీంకోర్టులో ఉందని చెప్పి తప్పించుకుంటున్నారని జర్నలిస్టులకు న్యాయం చేయట్లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి సూచించారు. జర్నలిస్టు సమస్యలపై సిపిఎం పార్టీ ప్రత్యేక సమస్యగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి జర్నలిస్టు సమస్యలకు పరిష్కారం చూపించాలని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఈ సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పోతునేని సుదర్శన్ మధిర సీనియర్ జర్నలిస్ట్ వార్త స్టాప్ రిపోర్టర్ శ్రీరామోజు యోగేష్, మధిర ప్రెస్ క్లబ్ సహాయం కోశాధికారి శ్రీధర్ ప్రచార కార్యదర్శి నవతెలంగాణ రిపోర్టర్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# మధిర మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రవేశాల దరఖాస్తులకు ఆహ్వానం

- ప్రిన్సిపల్ షేక్ షమీమ్




**మధిర ప్రజా జ్యోతి** జిలుగుమాడు పరిధిలోగల మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల /కళాశాల 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ షేక్ షమీమ్ గారు వెల్లడించారు. 5వ తరగతిలో 80 సీట్లకు గాను 60 మైనారిటీలకు,20 ఇతరులకు,ఇంటర్మీడియట్ ఫస్టియర్ యం. పి. సి, బై. పి. సి లలో 80 సీట్లకు గాను 60 మైనారిటీలకు,20 ఇతరులకు కేటాయించారు 16/12026 నుండి 28/1/2026 వరకు అప్లై చేసుకోవచ్చని ప్రిన్సిపల్ తెలియజేశారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం కరపత్రాలను ముస్లిం పెద్దల చేతుల మీదుగా విడుదల చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో షేక్ గాలిబ్ పాషా అధ్యక్షులు ముస్లిం ఐక్య సంఘం మధిర మండలం షేక్ సైదులు ప్రధాన కార్యదర్శి ముస్లిం ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి మధిర మండలం షేక్ జాకీర్ హుస్సేన్ కోశాధికారి ముస్లిం ఐక్య సంఘం మధిర మండలంషేక్ హైదర్ సభ్యులుసయ్యద్ రషీద్ అధ్యక్షులు ముస్లిం ఐక్య సంఘం మధిర టౌన్ మొహమ్మద్ నబీ సభ్యులు ముస్లిం ఐక్య సంఘం మధిర టౌన్షేక్ జాఫర్ సభ్యులు షేక్ బాసిత్ అలీ అధ్యక్షులు ముస్లిం ఐక్య సంఘం ఎర్రుపాలెం మండలం షేక్ నాగుల్ మీరా కోశాధికారి ముస్లిం ఐక్య సంఘం ఎరుపాలెం మండలం షేక్ జిలాని షేక్ ఇస్మాయిల్ సభ్యులు, పాఠశాల మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లచ్చన్నగూడెం ఐకెపి కొనుగోలు కేంద్రానికి ధాన్యం అమ్మిన రైతులకు చుక్కెదురు

- మిల్లర్ల దగాతో లక్షల రూపాయలు నష్ట పోయామంటు రైతులు ధర్నా
- వేంసూరు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత

**వేంసూరు,జనవరి22( ప్రజాజ్యోతి ):** ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో గల లచ్చన్నగూడెం గ్రామంలో గతేడాది సారవ వరి పంట కొనుగోలు చేసే దానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మిన రైతులకు చుక్కెదురు అయ్యింది.నేలకొండపల్లి కు చెందిన సహస్ర రైస్ మిల్లు,అరుణాచల శివ రైస్ మిల్లు ల యాజమాన్యాలు క్వింటా ధాన్యానికి 14 కేజీలు చొప్పున కటింగ్ చేసి ట్రక్ షీట్ లలో రాసి పంపి అట్టి వాటికి మాత్రమే సొమ్ము జమ చేశాక నష్టపోయిన 24 మంది రైతులు తాము మోస పోయామని తెలుసుకున్నారు.సుమారుగా బోనస్ తో కలిపి 30 లక్షలవరకు నష్టపోయినట్లు నిర్ధారణకు వచ్చి గురువారం తమకు న్యాయం చేయాలని మిల్లర్ల దగాతో లక్షల రూపాయలు నష్టం జరిగిందని,అట్టి మిల్లర్లకు లైసెన్సులు రద్దు చేయాలని కోరుతూ ప్రదర్శన చేసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.నాయబ్ తహశీల్దార్ బంతిరాం కు వినతిపత్రాన్ని ఇచ్చారు.ఆయన స్పందిస్తూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ముందు చెప్పారు గానీ కేజీ లు సంఖ్య చెప్పలేదని,ట్రక్ షీట్ లో ఐకెపి సిబ్బంది రాసిన బస్తాల సంఖ్యను,క్వింటాళ్ల సంఖ్యను మిల్లర్లు ఎలా కొట్టి వేసి తక్కువుగా రాసి సంతకం పెట్టి ముద్ర వేస్తారని,గ్రేడ్ ఏ అని నిర్ధారించి రాసి కోత ఎలా విధిస్తారని ఆవేదనను నాయబ్ తహశీల్దార్ బంతిరాం వద్ద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో:సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్,బాధిత రైతులు ఇమ్మడి మల్లేశ్వరరావు,నాయుడు శ్రీనివాసరావు,బోయినపల్లి సత్యనారాయణ,రాయల నరసింహారావు,ఇమ్మడి శంకర్ రావు,అన్నపురెడ్డి కృష్ణయ్య,పతేపరుపు అంజారావు,హనుమంతరావు,మాణికల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



# మాటూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

- క్రీడలను ప్రారంభించిన మాటూరు గ్రామ సర్పంచ్ రాయబారపు పుల్లారావు



**మధిర ప్రజా జ్యోతి:** గ్రామీణ ప్రాంతంలో ప్రతిభా క్రీడాకారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా మధిర మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలలో ఖో-ఖో పోటీలు క్లస్టర్ స్థాయిలో పోటీలు ప్రారంభించడం జరిగిందని మాటూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామసర్పంచ్ రాయబారపు పుల్లారావు మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు చక్కని ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని, ప్రతిరోజు క్రీడలకు కొంత సమయం కేటాయించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యతో పాటు మానసిక పటుత్వం సాధించవచ్చని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని తెలియజేస్తూ క్లస్టర్ స్థాయిలో రాణించిన చిన్నారులు మండల స్థాయిలో కూడా చక్కగా ఆడుతూ జిల్లా స్థాయి కి వెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని, క్రీడల ద్వారా ఏకాగ్రత మెరుగవుతుందని తెలిపారు. క్రీడలు నిర్వహణలో భాగంగా మొదటి రోజు మాటూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఖో ఖో పోటీల విజేతల వివరాలు బాలుర సీనియర్స్,జూనియర్స్ విభాగం నందు ప్రథమ బహుమతి - జడ్పిహెచ్ఎస్ మాటూరు ద్వితీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ మర్లపాడుబాలికల సీనియర్స్,జూనియర్స్ విభాగం నందు ప్రథమ బహుమతి - జడ్పిహెచ్ఎస్ మాటూరుద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ మర్లపాడుపాఠశాలలు బహుమతులు సాధించడం జరిగిందని, గెలుపొందిన వారికి ఈ నెల 28న మధిరలో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని క్రీడల కార్యదర్శి, మాటూరు ఉన్నత పాఠశాల పిడి బొగ్గుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొట్టె వెంకట్రామ్మ, గ్రామ ఉపసర్పంచ్ పడిగల రమాదేవి, మాటూరు గ్రామ వార్డు సభ్యులు కృష్ణకుమారి, శ్రీను, మోహన్ రావు, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు,కృష్ణారావు శంకర్ రావు, రాంబాబు, పుల్లారావు మర్లపాడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, కోటారెడ్డి, మాటూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు అన్ని వార్డుల్లో పోటీ

- జనసేన పార్టీ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మిర్యాల రామకృష్ణ



**మధిర ప్రజా జ్యోతి :** నిబద్ధతతో ప్రజా సేవ చేయడానికి మధిర మున్సిపాలిటీలో జన సైనికులు సిద్ధం ఉన్నారు.మధిర మున్సిపాలిటీలో అన్ని వార్డులలో జనసేన పార్టీ పోటీ చేస్తుంది అని జనసేన పార్టీ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మిరియాల రామకృష్ణతెలియజేశారు. గురువారం స్థానిక మధిర ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూరాజకీయం గా చైతన్యవంతమైన మధిర ప్రాంతంలో రౌడీయిజం రాజ్యమేలుతుంది,యువత, విద్యావేత్తలు సామాజిక సేవ చేసే వారికి జనసేన పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తుంది.20 సంవత్సరాలుగా మధిర పారిశ్రామిక అభివృద్ధికి నోచుకోక కల్లబొల్లి కపూర్లతో నాయకులు కాలం ఎలా పుచ్చుతున్నారు.మధిర లో వందల కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపనలు తప్ప ప్రారంభోత్సవాలు ఇప్పటివరకు లేకపోవడంతో మధిర ప్రాంత ప్రజలు నిరాశకు గురవుతున్నారు. ఎటువంటి పరిశ్రమలు మధిర నియోజకవర్గంలో నెలకొల్పు పోవడం ఇందుకు నిదర్శనం. నియోజకవర్గాలుగా ఉన్న సత్తుపల్లి, కొత్తగూడెం ఖమ్మం మొదలగు ప్రాంతాల్లో అనేక పరిశ్రమల నెలకొల్పడడంతో యువత జీవనోపాధ్యాయాన్ని పొందుతుంది.మధిరలో శాంతిభద్రతలు సక్రమంగా లేక గంజాయి రాజమేలుతోంది.ప్రజా సమస్యలపై పోరాటం చేసే స్థానిక నాయకత్వం ఇప్పటివరకు మధిరలో సక్రమంగా లేదు.మధిర కేంద్రానికి రోడ్డు కనెక్టివిటీ విజయవాడ నుండి గాని, ఖమ్మం నుంచి గానీ సరిగా లేకపోవడం దురదృష్టకరం.మధిర మున్సిపాలిటీలో 22 వార్డులలో పోటీకి 50 దరఖాస్తులు జనసేన పార్టీకి వచ్చాయి .. వాటిని పరిశీలించి గట్టి పోటీలో ఉండే విధంగా అభ్యర్థులను నిలబెట్టేందుకు జనసేన సిద్ధమవుతుంది.మధిర మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించండి.పవన్ కళ్యాణ్ నా నాయకత్వంలో జనసేన పార్టీ ప్రజాసేవ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు జనసేన పార్టీ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మిరియాల రామకృష్ణ తెలియజేశారు.మధిర ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మధిర జనసేన పార్టీ నాయకులు మోదుగు రమ్య, అనంత శివరామకృష్ణ, తాళ్లూరి డేవిడ్, అనుమోల నరేష్, మందడపు రామకృష్ణ, దీపకళ, సాయితేజ, పవన్, మంగమ్మ , పాల్గొన్నారు.